అమీన్‌పూర్ : ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

కారుకు ఓటేద్దాం..

- పటాన్‌చెరు నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం
- ఎమ్మెల్యేకు బొట్టుపెట్టి స్వాగతం పలుకుతున్న ప్రజలు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ నుంచి భారీగా చేరికలు

- అండగా ఉండని వాళ్లను తరిమికొట్టండి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- ఎమ్మెల్యే రోడ్ షోకు తరలివచ్చిన ప్రజానీకం

జిన్నారం: కొడకంచిలో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు

'గూడెం'ను గెలిపిద్దాం

అమీన్‌పూర్ : బీఆర్ఎస్‌లో చేరిన తలారి మల్లేష్‌కు పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

జిన్నారం, నవంబర్ 25 : ప్రతి పక్షాలను నమ్మి మోసపోతే గోసపడుతామని, కష్టాల్లో అండగా ఉండని వాళ్ల మాటలు నమ్మొద్దని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. జిన్నారం మండలంలోని దువ్వగుంట, మాదారం, కొడకంచి, మంత్రికుంట, కొర్లకుంట, నల్తూరు, లక్ష్మీపతిగూడెం, చౌదరిగూడెం, వావిలాల, గడ్డపోతారం, అల్లీనగర్, కిష్టయ్యపల్లి, ఖాజీపల్లి, జీఎంఆర్ కాలనీల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి శనివారం రోడ్ షో నిర్వహించారు. ఎమ్మెల్యేకు గ్రామాల్లో ప్రజలు మంగళహారతులతో వచ్చి నుదుట తిలకం దిద్ది స్వాగతం పలికి, గజమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్‌కు 50ఏండ్ల పాటు అధికారం అప్పగిస్తే ప్రజా సంక్షేమ కార్యక్రమాలను తుంగలో తొక్కి అవినీతి అరాచకం రాజ్యమేలిందని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో పదేండ్ల కాలం లో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు.

ఇంటింటికీ ప్రచారం..

బొల్లారం, నవంబర్ 25 : బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. శనివారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలర్ నిహారిక, కార్మిక నాయకులు వరప్రసాద్‌రెడ్డి గడపగడపకూ వెళ్లి కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

గూడెం మహిపాల్ రెడ్డికి ఓటు వేయాలి

అమీన్‌పూర్, నవంబర్ 25: అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీల్లో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ ఇన్‌చార్జి సపాన దేవ్ ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి పూర్తి మద్దతు, సంపూర్ణ సహకారం అందించాలని తుమ్మల పాండురంగారెడ్డి విజ్ఞప్తి చేశారు.

రామచంద్రాపురం : భారతీనగర్ ఎల్ఐజీలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే సతీమణి గూడెం యాదమ్మ, కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

బొల్లారం : కారు గుర్తుకు ఓటేసి గూడెం మహిపాల్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరుతున్న కౌన్సిలర్ నిహారిక

గుమ్మడిదల : మంబాపూర్‌లో కారు గుర్తుకు ఓటేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కులవృత్తులకు బీఆర్ఎస్ పెద్ద పీట

పటాన్‌చెరు : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్ చెరు, నవంబర్ 25 : తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్ద పీట వేశారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని ముదిరాజ్ భవన్‌లో ముదిరాజుల సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉనికి కోల్పోతున్న ప్రవృత్తులకు సీఎం కేసీఆర్ జీవం పోశారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, సీనియర్ నాయకులు సపాన్‌దేవ్, శంకర్‌యాదవ్, నాగసాని మాణిక్యం, అప్జల్, నివర్తి, జగన్, రాము, రాజు పాల్గొన్నారు.

అన్నివర్గాల అభ్యున్నతే మా లక్ష్యం

రామచంద్రాపురం, నవంబర్ 25 : అన్నివర్గాల అభ్యున్నతే మా లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. తెల్లాపూర్‌లో అపార్ట్‌మెంట్ వాసులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళం, ఆర్సీపురం డివిజన్‌లోని శ్రీనివాస్‌నగర్‌కాలనీలో వర్తక సంఘం ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిని ఎక్కడ కూడా విస్మరించకుండా పని చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ మల్లారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు దేవేందర్‌యాదవ్, కార్పొరేటర్ పుష్పానగేశ్, వర్తక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

బూత్‌స్థాయిలో పటిష్టంగా పనిచేయాలి

రామచంద్రాపురం, నవంబర్ 25: పార్టీ కార్యకర్తలు బూత్‌స్థాయిలో పటిష్టంగా పని చేయాలని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ భూపాల్‌రెడ్డి అన్నారు. ఆర్సీపురం డివిజన్‌లోని మాజీ కార్పొరేటర్ అంజయ్య నివాసంలో ఏర్పాటు చేసిన బూత్ కమిటీల సమావేశానికి ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ భూపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయిలో కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరించి ఓట్లు అభ్యర్థించాలని సూచించారు. ఓటరు లిస్ట్ ఆధారంగా ఓటర్లను కలిసి వారితో ఓటు వేయించేలా చూడాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తు బూత్ స్థాయిలో పకడ్బందీగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో సర్కిల్ అధ్యక్షుడు పరమేశ్, డివిజన్ అధ్యక్షుడు గోవింద్, ఏఎంసీ డైరెక్టర్ ఐలేశ్, నాయకులు బేకు యాదయ్య, నర్సింగ్‌రావు, కృష్ణకాంత్, సురేశ్, ముత్యం, విశాల్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ భూపాల్‌రెడ్డి

బీజేపీకి బిగ్ షాక్

జిన్నారం, నవంబర్ 25: మండలంలో బీజేపీకి బిగ్ షాక్ తగిలింది. గడ్డపోతారం గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణరావు తన అనుచరులతో కలిసి శనివారం గడ్డపోతారంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, జడ్పి వైస్ చైర్మన్ ప్రభాకర్, సర్పంచ్ ప్రకాశ్‌చారి లక్ష్మణ్‌రావుకు బీఆర్ఎస్ కండువా వేసి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వెంకటేశంగౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు రాజేశ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణరావు

ప్రత్యేక పంచాయతీ చేయాలని ఎమ్మెల్యేకు వినతి

జిన్నారం, నవంబర్ 25: గడ్డపోతారం గ్రామ పంచాయతీలోని గడ్డపోతారంతో పాటు చెట్లపోతారం, అల్లీనగర్, తెలంగాణ కాలనీ, కిష్టయ్యపల్లి, దాచారం, ఐడీఏ కాలనీలు ఉన్నాయని, వీటిలో నుంచి గడ్డపోతారం, చెట్లపోతారం, అల్లీనగర్ గ్రామాలను కలిపి ఒక గ్రామ పంచాయతీగా పరిగణించి, కిష్టయ్యపల్లి, దాచారం గ్రామాలను కలిపి ఒక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి శనివారం వినతి పత్రాన్ని అందజేశారు.

వీరభద్రస్వామికి బంగారు తొడుగు బహూకరణ

గుమ్మడిదల, నవంబర్ 25 : జిల్లాలోని సుప్రసిద్ధ దైవ క్షేత్రమైన బొంతపల్లి వీరభద్రస్వామి ఆలయంలో జరిగిన వీరభద్రస్వామికి భక్తులు బంగారు తొడుగును కానుకగా అందజేసి మొక్కులు తీర్చుకున్నారు. శనివారం మండలంలోని వీరన్న గూడెంలో బొంతపల్లి వీరభద్రస్వామి ఆలయంలో కొలువుదీరిన భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారికి భక్తులు బంగారు కవచంతో తయారు చేసిన తొడుగును ఈవో శశిధర్‌గుప్తాకు అందజేశారు. అనంతరం మూలవీరట్టైన వీరభద్రస్వామి వారికి బంగారు తొడుగులు అలంకరించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బంగారు తొడుగును బహూకరించిన భక్తులను ఆలయ మర్యాదలతో ఈవో సన్మానించారు.

ఈవో సమక్షంలో బంగారు తొడుగు బహూకరించిన భక్తులు